

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి






మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 18 మే 2024 పేజీలు 8


# అభివృద్ధి పనులపై...

## కలెక్టర్‌లతో వీడియోతో సమావేశం




- పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీ.
- కనీస మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చెయ్యాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి .



అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం

సంగారెడ్డి మేజర న్యూస్ ప్రతినిధి ; అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన కనీస మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి , డి ఆర్ ఓ పద్మజారాణి , ట్రైని ఐఏఎస్ అధికారి మనోజ్ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.


వివరాలు 4లో


# పక్కుందీగా...

## సప్లమెంటరీ పరీక్షలు

: జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు






వివరాలు 5లో


# కౌంటింగ్ కేంద్రాన్ని...

## పరిశీలించిన ఎన్నికల కమిషనర్



- స్ట్రాంగ్ రూమ్ , కౌంటింగ్ హాల్ లు సీ.సీ కెమెరాల ద్వారా అనుక్షణం పర్యవేక్షణ
- కౌంటింగ్ కేంద్రం వద్ద నిరంతరం సాయుధ బలగాల పహారా
- కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు
- స్ట్రాంగ్ రూమ్ ల లాక్ బుక్ లను పరిశీలించిన రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కేంద్రం గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని రాష్ట్ర ఎన్నికల అదనపు కమిషనర్ లోకేష్ కుమార్ శుక్రవారం కలెక్టర్ క్రాంతి వల్లూరు,జిల్లా ఎస్పీ రూపేష్ కుమార్లతో కలిసి సందర్శించారు. స్ట్రాంగ్ రూమ్ లలో కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)ను ఓట్ల లెక్కింపు కేంద్రమైన రుద్రారం గీతం యూనివర్సిటీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచిన ఈవీఎం లు, సెక్యూరిటీ లాక్ బుక్ రిజిస్టర్స్ లను, మూడు అంచెల సెక్యూరిటీ ఏర్పాటుల ను రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా లోటుపాట్లకు తావులేకుండా కౌంటింగ్ కేంద్రం వద్ద పకడ్బందీ సెక్యూరిటీ చర్యలు జిల్లా యంత్రాంగం చేపట్టినట్లు తెలిపారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు ,ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం పరిశీలించేందుకు వీలుగా సీ.సీ కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద, కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులో ఉన్నట్లు తెలిపారు.. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి ఇతరులెవరూ లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు.. గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తున్న ప్రతి కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ సీల్ లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అధికారులకు సూచనలు చేశారు.


వివరాలు 4లో


# బియ్యం డెలివరీ వేగవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




వివరాలు 4లో

# బంగారుకుంట తండాలో ఉపాధి హామీ కూలీ చంప్లి మృతి



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : శుక్రవారం అడవిదేవులపల్లి మండలం బంగారుకుంట తండ గ్రామ పంచాయతీలో ఉదయం ఉపాధి హామీ పనులను ముగించుకొని సుమారు 11.30 గంటలకు తిరిగి వస్తుండగా మార్గామాద్యలో కళ్ళు తిరిగి కింద పడగా తోటీ కూలీల సహాయంతో హాస్పిటల్ తరలించగా కుర్ర చంప్లి చనిపోయారు.

## పల్చం శ్రీను పై జరిగిన దాడికి స్థానిక ఎమ్మెల్యేకి ఎటువంటి సంబంధం లేదు

### – మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరిగిన మున్సిపాలిటీ కాంగ్రెస్ పదవ వార్డు నాయకులు పల్చం శ్రీను పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులను ఎవరు ప్రోత్సహించవద్దని తెలిపారు. కారణాలు ఏమైనా కాంగ్రెస్ నాయకుని పై దాడిని కాంగ్రెస్ పార్టీ పక్షాన ఖండిస్తూ సానుభూతిని వ్యక్తం చేశారు. వ్యక్తిగత దాడులను పార్టీకి పార్టీ నాయకులకు పూయవద్దని మరియు ఈ దాడికి స్థానిక ఎమ్మెల్యేకి ఎలాంటి సంబంధం లేదని తెలియజేస్తూ పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో సమన్వయంతో కలిసిమెలిసి ముందుకు వెళ్లాలని కోరారు.

## పెనుగాలులకు విరిగిన మామిడి చెట్లు

### అకాల వర్షంతో అపార నష్టం

### పండ్ల తోటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### పండ్ల తోటల సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజ నేయులు



నడిగూడేం, మునగాల, మేజర్‌న్యూస్ : నడిగూడేం, మునగాల మండలాల్లో గురువారం వీసిన పెనుగాలులకు పలు గ్రామాల్లో మామిడి, నిమ్మ తోటల్లో చెట్లు పడి పోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని పండ్ల తోటల సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. మునగాల, నడిగూడేం మండలాల్లో రెండు వేల ఎకరాల్లో పండ్ల తోటలు ఉన్నాయని ఈ ఏడాది నాలుగుసార్లు అకాల వర్షాలకు,గాలి దుమారాలకు పడ్ల తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు.ఇప్పటికైనా సంబందిత శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

# డ్రాలో కేటాయించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను లబ్దిదారులకు ఇవ్వాలి

### – సిపిఐ



భువనగిరి మేజర్‌న్యూస్ః గత శాసన సభ ఎన్నికల ముందు భువనగిరి పట్టణం సింగన్నగూడెం బైపాస్ వద్ద నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను డ్రాలో తీసిన లబ్దిదారులకే ఇండ్లు కేటాయించాలని కోరుతు సిపిఐ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యలయంలో వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ వర్గ సభ్యులు ఏశాల ఆశోక్ మాటలాడుతు భువనగిరి పట్టణంలో గత 5 సంవత్సరాల క్రితం సుమారుగా 500డబుల్‌బెడ్‌రూం ఇండ్లు దాదాపుగా పూర్తి చేసి లబ్దిదారులకు డ్రా సిష్టంలో పంపిని చేసినారని తెల్పారు.కాని లబ్దిదారులను అట్టి ఇండ్లలోకి పోనియకపోవడంతో, నేడు అట్టి ఇండ్లు పనికి రాకుండ పోతున్నాయని తెల్పారు. దొంగలు కిటికిలు, దర్వాజలు విలువైన వస్తువులను ఎత్తుకు పోతున్నారని ఆవేదన వ్యక్త పరిచినారు. ఇకనైన కాంగ్రేస్ ప్రభుత్వం చొరవ తీసుకుని కాలనీలో మౌళిక వసతులు పూర్తిగా కల్పించి లబ్దిదారులకు అందజేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో జిల్లా మహిళ అధ్యక్షురాలు సోమన సబిత,పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మయ్య,చింతల మల్లేషం,చిక్క నరసయ్య పాల్గోన్నారు.

## ధాన్యం కొనుగొలును వెగవంతం చేయాలి

### – కొండమడుగు నర్సింహ



భువనగిరి మేజర్‌న్యూస్ః జిల్లా యంత్రాంగం,ప్రజా ప్రతినిధులు రైతుల ఇబ్బందులపై వెంటనే స్పందించి ధాన్యం కొనుగొలను వేగవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమీటి సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా భువనగిరి మండల పరిదిలోని ఐకెపి సెంటర్లను సిపిఎం ఆద్వర్యంలో సందర్శించి జరుగుతున్న ,రైతులు ఎదుర్కోంటున్న ఇబ్బందులను మండల ఎంఆర్ఓను కలసి విపతి పత్రంను ఇచ్చారు.ఈ సందర్బంగా నర్సింహ మాటలాడుతు ఆరుగాళ్లం కష్టపడి పండించిన వరి ధాన్యంను ప్రభుత్వం కొనుగొలు చేయక కళ్ళాల వద్ద అలానే ఉండడంతో,ఇటివల కురుస్తున్న వర్షాలకు వరి ధాన్యం తడిసి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెల్పారు.గత బీఆర్ఎస్ పాలనలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ మాటలాడి,నేడు వారు కూడ గత పాలకుల వలె రైతు పట్ల నిర్లక్ష్యం చూపుతున్నారని ఆవేదన వ్యక్త పరిచినారు.వెంటనే ప్రభుత్వ యంత్రాంగం లారిల కొరత లేకుండ చూసి,రైతుల వద్ద ఉన్న వరి ధాన్యంను కొనుగొలు చేసి,వెంటనే మిల్లులకు తరలించాలని కోరారు.ఈ కార్యక్రమములో దయాల నర్సింహ,లావుడియా రాజు,పల్లెర్ల అంజయ్య,బొల్లెపల్లి కుమార్, సిలువేరు ఎల్లయ్య,అబ్దుల్లాపురం వెంకటేష్,కొండాపురం యాదగిరి, ఎదునూరి వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

### తీన్మార్ మల్లన్న గెలుపు కోసం

# ప్రచారం నిర్వహించిన తంగళ్లపల్లి రవికుమార్



భువనగిరి మేజర్‌న్యూస్ః ఈనెల 27వ తేదిన జరుగుతున్న పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికల సందర్భంగా వరంగల్,ఖమ్మం,నల్లగొండ నుండి కాంగ్రేస్ పార్టీ తరుపున పోటి చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మద్దతుగా పిసిసి డెలిగెట్ సభ్యులు తంగళ్లపల్లి రవి కుమార్ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ట్రస్మా జిల్లా అధ్యక్షులు జలంధర్ రెడ్డిని కలసి మద్దతు తెల్పవలసినదిగా కోరారు. అదే విదంగా సాయి కృప డిగ్రీ కాలజీలో ప్రిన్సిపాల్ యాకుబ్‌ను కలసి మద్దతు కోరారు. ఈ ప్రచారంలో కౌన్సిలర్ సలాఉద్దీన్, నాయకులు అతహర్,గుమిడెల్లి రమేష్, రంజిత్, ఎడమ ప్రమీన్, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు రమేష్ యాదవ్ పాల్గోన్నారు.

## మానవత్వం చాటుకున్న రాహుల్



కోదాడ, మేజర్‌న్యూస్ : అనంతగిరి రోడ్డులో రంగన్న గుడి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు బైక్‌లు ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. సంఘటనా స్థలంలో ఉన్న మాడుగుల రాహుల్ మానవత్వం చాటుకున్నారు. బాధితులను స్వయంగా పట్టుకొని అంబులెన్స్‌లోకి ఎక్కించారు. ఎవరూ ముందుకు రాకపోయినా రాహుల్ స్పందించి సాయం చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## అక్రమ ఇసుక నిలవలు

### సమాచార వికాస్ సమితి కృష్ణారెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌లపై కేసులు నమోదు చేసిన అధికారులకు అభినందనలు. అదే క్రమంలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అనుమతులు లేకుండా చెరువుల్లోని బంక మట్టి(షిల్ట్)ను అక్రమంగా తరలించి ఇటుక బట్టిల వద్ద భారీ పరిమాణంలో గల నిల్వలను తనిఖీ చేసి సీజ్ చెయాలి. కేసులు నమోదు చేయాలి. జరిమానాలు విధించాలి. నిల్వ పరిమాణానికి తగిన రాయల్టీకి 10 రెట్లు జరిమానా విధించాలని సమాచార హక్కు వికాస సమితి డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ఎవరిని వదలవద్దని, తక్షణమే ఇటుక బట్టీల వద్ద గల అనుమతులు లేని మట్టి నిల్వలను లెక్కించి కేసులు నమోదు చెయ్యాలని, (నాలా) అనుమతి లేని వారిపై (వ్యవసాయ భూమిని వ్యాపార అవసరాలకు వాడుటకు ముందు ద్వారా అనుమతితో మార్పిడి) సంబంధిత రెవిన్యూ, నీటిపారుదల మైనింగ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. తద్వారా ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం నకు ఒక వెయ్యి కోట్లు పైగా ఆదాయం వచ్చే అవకాశం వుంది. ఈ ఆదాయంతో ప్రతి చెరువును అభివృద్ధి చేయవచ్చు. ఈ డిమాండ్ సంబంధిత అధికారులకు చేరే వరకు చర్యలు తీసుకునే వరకు షేర్ చెయ్యండి. సోషల్ మీడియా ఉద్యమంలో పాల్గొనండి. పైసా ఖర్చు లేకుండా, ప్రయాస లేకుండా, నిరంతరం పరిశీలన, పిర్యాదులు, వినతులు ఇవ్వడం ద్వారా అవినీతి, అక్రమాలకు, దోపిడీకి వ్యతిరేకంగా కలసి కట్టుగా పోరాడుదాం. ప్రజా పాలన, ప్రజా సంక్షేమం కోసం,ప్రజలందరికీ మేలు కోసం, ప్రతి అడుగు, ప్రతి మెసేజ్ ప్రజల చైతన్యం కోసం కలిసి నడుద్దాం-ప్రగతి సాధిద్దాం.

# అధునాతనంగా డిష్ టీవీ స్మార్ట్ ప్లస్

## నూతన లోగో ఆవిష్కరించిన నటి శ్రద్ధ దాస్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: డిష్ టివి, భారతదేశంలోని వినోద రంగాన్ని మరింత వినోదాత్మకంగా మార్చడానికి డిష్ టీవీ ఒక సంచలనాత్మక చొరవను ప్రారంభించింది. ప్రముఖ డిటిహెచ్ ప్రొవైడర్గా, ఇది 'డిష్ టీవీ స్మార్ట్ ' పేరుతో తన వినూత్న ఆఫర్ను ప్రారంభించింది. ఈ ఆవిష్కరణ పరిశ్రమలో ఒక అగ్రగామి చర్యను సూచిస్తుంది, కస్టమర్లకు టీవీ మరియు ఓటిటి కంటెంట్లను అదనపు ఖర్చు లేకుండా ఏ స్క్రీన్లోనైనా, ఎక్కడనుండైనా వీక్షించడానికి యాక్సెస్ని అందిస్తుంది. ఈ చొరవ సౌలభ్యం, సౌకర్యం విస్తరించిన వినోద ఎంపికలకు ప్రాధాన్యతనిస్తుంది, కస్టమర్లు వారి వీక్షణ అనుభవాన్ని వారి ప్రాధాన్యతలకు అనుగుణంగా అనుకూలీకరించే అవకాశాన్ని వారికి అందిస్తుంది. అనుభవాన్ని మెరుగుపరుస్తుంది ఈ కార్యక్రమంలో డిష్ టీవీ స్మార్ట్ ప్లస్ సేవలను ఆవిష్కరించిన నటి శ్రద్ధా దాస్ మాట్లాడుతూ, 'భారతీయ సినిమా విషయానికి వస్తే, బాలీవుడ్ అందరి మదిలోకి వస్తుంది. అయితే, ఇటీవలి కాలంలో, భారతదేశంలో ప్రాంతీయ సినిమా ఊపందుకోవడమే కాకుండా మంచి గుర్తింపు పొందుతోంది. మరాఠీ, తమిళం, తెలుగు మలయాళం వంటి చిత్ర పరిశ్రమలలో అదరణపొందిన మేము డిష్ టీవీ స్మార్ట్ ప్లస్ సేవలతో మరిన్ని భాషలలో గుర్తింపు డిష్ స్మార్ట్ పొందుతామని నేను నమ్ముతున్నాను. ఓటిటి మరియు టీవీని ఒకే వేదిక క్రిందకు తీసుకురావడానికి డిష్ టివి యొక్క వినూత్న విధానం సంచలనాత్మకమైనది. ఇది భాష లేదా శైలితో సంబంధం లేకుండా వినోదాన్ని పొందేలా చేస్తుంది. డిష్ టీవీ స్మార్ట్ స్మార్ట్ సేవలు వినోదాన్ని విప్లవాత్మకంగా మారుస్తాయని నేను విశ్వసిస్తున్నాను. ఈ మార్పులో భాగమైనందుకు నాకు చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ దోభాల్, సిఇఒ, డిష్ టివి ఇండియా లిమిటెడ్, మాట్లాడుతూ డిష్ టీవీ ప్రారంభమైనప్పటి నుండి, ప్రజలు తమ ఇష్టమైన కంటెంట్ ను ఆస్వాదించడానికి కొత్త మార్గాలను అందించడం ద్వారా వినోద రంగాన్ని మార్చింది. నేటి ఆధునిక యుగంలో సాంప్రదాయ టెలివిజన్ ఓటిటి ప్లాట్ఫారము రెండూ అనివార్యమని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము మరియు మా ప్రతిపాదనతో, వాటి సమాన ప్రాముఖ్యతను పునరుద్ఘాటించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామని' తెలిపారు. డిష్ టీవీలో, మేము అన్నిటికంటే కూడా కస్టమర్ సంతృప్తికి ప్రాదాన్యతనిస్తామని, తాము చేపట్టే ప్రతి చొరవ విలువ సౌలభ్యాన్ని అందించడానికి ఉద్దేశించబడింది. 'డిష్ టీవీ స్మార్ట్ ప్లస్ సర్వీసెస్' పరిచయం మా కస్టమర్ల వినోదానికి ప్రాప్యతను మెరుగుపరచడమే కాకుండా వారి ప్రాధాన్యతలు సంతృప్తికి ప్రాధాన్యతనివ్వడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది.




'డిష్ టీవీ స్మార్ట్ ప్లస్ సర్వీసెస్'తో వారి ప్రాధాన్యతలు సంతృప్తికి ప్రాధాన్యతనిస్తూ, మా నినాదం నయే భారత్ కా స్మార్ట్ కనెక్షన్ కు కట్టుబడి, ఆధునిక భారతీయ కుటుంబాల యొక్క విభిన్న అవసరాలను తీర్చడానికి మేము కృషి చేస్తున్నాము అని మనోజ్ దోభాల్ వ్యాఖ్యానించారు. పరిశ్రమలో కస్టమర్ అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వ్యూహాత్మక సహకారాన్ని అందిం చడం ద్వారా, డిష్ టీవీ భవిష్యత్ ఆవిష్కరణలకు మార్గం సుగమం చేస్తుంది, దేశవ్యాప్తంగా వినియోగదారులకు వినోద అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తుంది.

# శామ్కో మ్యూచువల్ ఫండ్ ప్రవేశపెడుతోంది స్పెషల్ ఆపర్చునిటీస్ ఫండ్

## మే 17న ఎన్ఎఫ్ఓ ప్రారంభం..31న ముగింపు

SAMCO MUTUAL FUND

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రముఖ ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్ సంస్థ అయిన శామ్కో అసెట్ మేనేజ్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ కొత్తగా స్పెషల్ ఆపర్చునిటీస్ ఫండ్ ని ఆవిష్కరిస్తోంది. మార్కెట్ లో అవకాశాలను గుర్తించి, ఉండాల్సిన దానికన్నా తక్కువ విలువ ఉన్న సాధనాలు లేదా అంతగా అందరికీ తెలియని అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా దీర్ఘకాలంలో పెట్టుబడి ని పెంచే లక్ష్యంతో. ఈ విశిష్టమైన ఫండ్ డిజైన్ చేయబడింది. శామ్కో మ్యూచువల్ ఫండ్కి చెందిన స్పెషల్ ఆపర్చునిటీస్ ఫండ్ అనేది డిస్రప్షన్ అనే వ్యూహంతో రూపొందించబడింది. ఇందులో 10 విశిష్టమైన ఉప-వ్యూహాలు ఉన్నాయి. వీటిలో డిజిటైజేషన్, ఇన్సైడర్ మిర్రర్ ట్రేడింగ్, స్పిన్ ఆఫ్స్, కార్పొరేట్ చర్యలు, రిఫార్మ్స్ (రెగ్యులేటరీ, గవర్నమెంట్),అండర్ వేల్యూగా ఉన్న హోల్డింగ్ కంపెనీలు,ప్రీమియమై జేషన్, దీర్ఘకాలంలో సుస్థిరంగా ఉండే ట్రెండ్స్, ఇన్నోవేషన్ టెక్నలాజికల్ డిస్రప్షన్ (నవకల్పనలు, సాంకేతిక మార్పులు), ఆర్గనైజ్డ్ షిఫ్ట్ (సంఘటిత మార్పులు), న్యూ ఎమర్జింగ్ సెక్టార్స్ (కొత్త, వర్ధమాన రంగాలు) ఉన్నాయి. భావి వృద్ధి సాధన, ఇన్వెస్టర్లకు మరింత విలువను చేకూర్చే దిశగా కొత్త పెట్టుబడి ఐడియాలను రూపొందించేందుకు, విప్లవాత్మకమైన మార్పులు ప్రత్యేక పరిస్థితుల రూపంలో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ మోడల్లోని 10 ఉప-వ్యూహాలు ఒక పద్ధతి ప్రకారం ముందుకెళ్లేందుకు తోడ్పడతాయి. సరళత్వం అనేది ఈ ఫండ్కి సంబంధించిన ప్రధాన ఫీచరు. వివిధ రంగాలు, థీమ్లవ్యాప్తంగా వర్ధమాన ట్రెండ్స్ను, ఎప్పటి కప్పుడు మారిపోయే మార్కెట్ పరిస్థితుల తో వచ్చే అవకాశాలను నిరాటంకంగా అందిపుచ్చుకునేందుకు ఇది ఉపకరిస్తుంది.అధునాతన , విశ్వసనీయమైన ఆర్థిక పరిష్కార మార్గాలు అందించడం ద్వారా ఇన్వెస్టర్లకు సాధికారత కల్పించాలనేది శామ్కో మ్యూచువల్ ఫండ్ లక్ష్యం. చురుగ్గా వ్యవహరిస్తూ, మారే పరిస్థితులకు అనుగుణంగా సత్వరం మారగల గడం అనేది శామ్కో స్పెషల్ ఆపర్చునిటీస్ ఫండ్ ప్రత్యేకతలు. పెట్టుబడుల ప్రపంచంలో వివిధ రంగాలు, థీమ్లవ్యాప్తంగా ఎప్పటికప్పుడు మారిపోయే పరిస్థితులను ఎదుర్కొంటూ సమర్ధంగా ముందు కెళ్లగలిగే సరళత్వం మా ఫండ్ సొంతం అని శామ్కో మ్యూచువల్ ఫండ్ సీఈవో విరాజ్ గాంధీ తెలిపారు. శామ్కో ఎస్ఓఎఫ్ పెట్టుబడుల పరిధి కేవలం నిర్దిష్ట మార్కెట్ క్యాపిటలైజేషన్ కంపెనీలకే పరిమితం కాకుండా విస్తృతమైనదిగా ఉంటుంది. ఈ వ్యూహం వల్ల లార్జ్-క్యాప్ నుంచి మైక్రో-క్యాప్ కంపెనీల వరకు విస్తృత మార్కెట్లోని ప్రత్యేక పరిస్థితులను అన్వేషించేందుకు, వాటి నుంచి ప్రయోజనాలను పొందేందుకు సాధ్యపడుతుంది. ఏదో ఒక నిర్దిష్ట సెగ్మెంట్కు మాత్రమే పరిమితం కాకపోవడం వల్ల ఈ ఫండ్, ఎప్పటికప్పుడు తలెత్తే విస్తృత పెట్టుబడుల అవకాశాలను అందిపుచ్చుకో గలుగుతుంది. తద్వారా మార్కెట్లో వైవిధ్యమైన, అలాగే ఎక్కువగా అందరూ దృష్టి పెట్టని అవకాశాలను కూడా కొన్ని సందర్భాల్లో అందిపుచ్చుకోవడం ద్వారా పెట్టుబడిని పెంచే సామర్థ్యాలు కలిగి ఉంటుంది. పన్నుపరంగా ప్రయోజనకరంగా ఉండటం కూడా శామ్కో స్పెషల్ ఆపర్చునిటీస్ ఫండ్లో మరో ప్రత్యేకత. థీమాటిక్ ఇన్వెస్ట్మెంట్స్ను మేము అంతర్గతంగా నిర్వహించడం వల్ల, ఇన్వెస్టర్లు తరచుగా వివిధ థీమాటిక్ ఫండ్స్ను కొని, అమ్మడం వల్ల తలెత్తే పన్నుపరమైన భారాలను నివారించ గలుగుతా ము. దీని వల్ల అదనపు పన్ను భారం తగ్గుతుంది. థీమాటిక్ ఫండ్స్లో విడివిడిగా లావాదేవీలు జరపడం వల్ల తలెత్తే పన్ను భారాన్ని నివారించడం వల్ల మొత్తం రాబడుల పరిమాణం పెరిగేందుకు అవకాశం ఉండగలదని శామ్కో మ్యూచువల్ ఫండ్ సీఐవో ఉమేశ్కుమార్ మెహతా తెలిపారు. అంతేగాకుండా, వివిధ రంగాలు, థీమ్లవ్యాప్తంగా పెట్టుబడులను విస్తరించడం ద్వారా ఈ ఫండ్, డైవర్సిఫికేషన్ ప్రయోజనాలను కూడా అందిస్తుంది .నిర్దిష్ట థీమాటిక్ లేదా సెక్టోరల్ ఫండ్స్లో ఇన్వెస్ట్ చేయడం వల్ల తలెత్తే రిస్కులను నివారించగలదు. భావి వృద్ధి అవకాశాలను మరింతగా అందిపుచ్చు కునేందుకు, ఒకే దానిలో ఇన్వెస్ట్ చేయడం వల్ల తలెత్తే రిస్కులను తగ్గించేందుకు, ఇన్వెస్ట్మెంట్ పోర్ట్ఫోలియో సమతూకంగా ఉండేలా చూసేందుకు, ఈ విధానం ఉపయోగపడుతుంది. పెట్టుబడులపరంగా ఉండే రిస్కులను సమర్ధంగా ఎదుర్కొనేందుకు ఈ అంశాలు ఎంతో కీలకమైన విగా ఉంటాయి.

# పాండురంగాచారికి సత్కారం

## బ్రహ్మంగారి మఠం వరకు త్వరలో సైకిల్‌జాత



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః కులమత రహిత సమాజ ఆశయమే శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామికి మనం ఇచ్చే నిజమైన బహుమతి అని వర్కర్స్ పార్టీ ఆఫ్ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగాచారి అన్నారు. విశ్వబ్రాహ్మణులు రాజ్యాధికారం దిశగా ఎదగాలని సూచించారు. ట్యాంక్‌బండ్‌పై జరిగిన స్వామి 331 ఆరాధనోత్సవాల్లో పాండురంగాచారిని నిర్వాహకుడు రవీంద్రాచారి ఆత్మీయం గా సత్కరించారు.స్వామి రచనలను, సందేశాలను ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రచారం చేయాలని సూచించారు.వీరబ్రహ్మేంద్రస్వామి పేరుతో విశ్వవిద్యాలయాలు ఏర్పాటుచేయాలని పాండురంగాచారి కోరారు.త్వరలో నగరం నుండి బ్రహ్మంగారి మఠం వరకు సబ్బండ వర్గాలతో 101సభ్యులతో సైకిల్‌జాతా ప్రారంభించనున్నట్లు తెల్పారు.

## ఘనంగా లోక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు



అంబర్పేట, మేజర్‌న్యూస్ ః భారత జాతీయ లోక్దళ్(ఓం ప్రకాష్ చౌతాలా) పార్టీ రాష్ట్ర అధ్యక్షుని జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం హిమాయత్ నగర్ పార్టీ కార్యాలయంలో కేక్ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రాజకీయాల వైపు చూడాలన్నారు. దేశ భవిష్యత్ యువత పైనే ఉందని ఆ దిశగా రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మతాలకు అతీతంగా రాజకీయాలను చేసే పార్టీల వైపు మొగ్గు చూపాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పుల్లూరి వెంకటరాజేశ్వర్ రావు పిలుపునిచ్చారు.

# జెమ్ మోటార్స్ షోరూమ్‌లో మారుతి యెక్క సరికొత్త స్విఫ్ట్ కారు ఆవిష్కరణ




హైదరాబాద్, మేజర్ న్యూస్: జెమ్ మోటార్స్ షోరూమ్లో మారుతి యెక్క సరికొత్త స్విఫ్ట్ కారును సినీ నటి కావ్య కళ్యాణ్రామ్ చేతుల మీదుగా మారుతి సుజుకి ఇండియా కమర్షియల్ బిజినెస్ హెడ్ సురేష్ బాబు, రీజినల్ మానేజర్ బిక్రమ్ సతాపతి, జెమ్ మోటార్స్ మానేజింగ్ డైరెక్టర్ రాజు యాదవ్, సి.ఈ.ఓ కల్పనా రామ్లు కలిసి మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ కావ్య కళ్యాణ్రామ్ మీడియాతో మాట్లాడుతూ మారుతి కార్లు బెస్ట్ మేంటనెన్స్ ఫ్రీ కార్లని, ఎక్కువ మైలేజ్ను కూడా ఇస్తాయని, తనకు మారుతీ కార్లంటె ఇష్టమని తెలిపారు. జెమ్ మోటార్స్ మానేజింగ్ డైరెక్టర్ రాజు యాదవ్ మాట్లాడుతూ ఇక్కడ కొండాపూర్లోని జెమ్ మాటార్స్ షోరూమ్లో ఈ కొత్త స్విఫ్ట్ని మార్కెట్లోకి విడుదల చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. కొత్త స్విఫ్ట్లో 6 ఎయిర్బ్యాగ్స్ స్టాండర్డ్గా అందిస్తున్నారు. ఇందులో హిల్ హోల్డ్ అసిస్ట్,ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రాం,రివర్స్ కెమెరా పార్కింగ్,ఎ.బి.ఎస్ విత్ ఈ.బీ.డీ లాంటి ఎడ్వాన్స్ ఫీచర్స్నిచ్చారు.6 సింగిల్ టోన్, 3 డ్యుయల్టోన్ కలర్స్తో..మెత్తం 9 వారియంట్స్లో ఇది అందుబాటులో ఉంది.పెట్రోల్లో అందుబాటులో ఉండే కొత్త స్విఫ్ట్లో 1197సీసీ నిచ్చారు. దీని ప్రారంభ ఎక్స్షోరూమ్ ధర 6,49,000. ఈ కార్యక్రమంలో షోరూమ్ సిబ్బంది మరియు కస్టమర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై...

## కలెక్టర్‌లతో వీడియోతో సమావేశం




మొదటిపేజీ తరువాయి...

వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించడంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌలిక వసతుల పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌలిక వసతుల కల్పన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాలలను పున ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని, ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల విద్యార్థులకు సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల పెయింటింగ్ వేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన చోట పెయింటింగ్ పనులు సైతం చేపట్టాలని, మంజూరు చేసి ఇప్పటివరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూని ఫామ్ జిల్లాలకు చేరుతున్నాయని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్ట చేరిందని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్ట చేరుతుందని సిఎస్ తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలో కుట్టే ఆర్డర్ అందించాలని సి ఎస్. కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పున ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారం లు సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారం పై జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటి ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. డిసెంబర్ 8న ప్రజావాణి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించామని, ఎన్నికల నేపథ్యంలో జూన్ 07 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ ఉన్నప్పటికీ రికార్డు సమయంలో 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 15 లక్షల మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేయాల్సి ఉందని, వీటిని సత్వరమే కొనుగోలు చేయాలని అన్నారు. 5 రోజులపాటు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సీఎస్ సూచించారు.

రైతులకు ఎట్టి పరిస్థితులలో నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభించామని, చివరి దశలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు పురోగతి అంశాలను ఎప్పటికప్పుడు ప్రచారం చేయాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని వేలం వేశామని, వీటిని త్వరితగతిన కొనుగోలు దారులకు అప్పగించాలని, గోడౌన్ల నుంచి త్వరితగతిన ధాన్యం తరలింపు పూర్తి కావాలని సీఎస్ సూచించారు. వీడియో సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా లో 211 వరి కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు 68,236 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని , ఇందులో 7485 మంది రైతులకు 89.69 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించడం జరిగిందని, అకాల వర్షాలు పడుతున్నందున వేగవంతం చేయాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని , చివరిగింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు,సెంటర్ ఇన్చార్జిస్ కి సూచనలు జారీ చేశామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి తెలిపారు ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారిణి వనజాత, పౌర సరఫరాల శాఖ మేనేజర్ కొండలరావు ,డి ఆర్ డి ఓ జ్యోతి బి,డీఈఓ వెంకటేశ్వర్లు , కలెక్టరేట్ ఏవో పరమేష్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాన్ని...

## పరిశీలించిన ఎన్నికల కమిషనర్



మొదటిపేజీ తరువాయి...

జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ఈవీఎంలు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్లకు అదనంగా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసినట్లు కౌంటింగ్ సెంటర్లో జనరేటర్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రయినీ ఐఏఎస్ మనోజ్, కామారెడ్డి ట్రయినీ ఐపీఎస్ కాజల్ సింగ్, నిమ్స్ ప్రత్యేకధికారి ర వీందర్ రెడ్డి , ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జహీరాబాద్ ఎంపీగా బీబీ పార్టీలు గెలుపు ఖాయం

## పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : జజహీరాబాద్ ఎంపీగా బీబీ పార్టీలు గెలుపు ఖాయం. పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ పెద్ద శంకరంపేట్... జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ విజయం ఖాయమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ పేర్కొన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు.. దేశవ్యాప్తంగా బిజెపి కి మంచి ఆదరణ లభిస్తుందని 400 పైగా పార్లమెంట్ స్థానాలు గెలుచుకుంటుందన్నారు.. బీబీ పాటిల్ గెలుపు కోసం కృషిచేసిన బిజెపి కార్యకర్తలు నాయకులు అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు ఎంపిటిసి దామోదర్ మాజీ సర్పంచులు.. సూర్య ప్రకాష్ అశోక్.. శ్రావణ్ కుమార్ మంగళ కృష్ణ ఎర్ర శ్రీహరి తదితరులు పాల్గొన్నారు...హీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ విజయం ఖాయమని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ పేర్కొన్నారు.. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు.. దేశవ్యాప్తంగా బిజెపి కి మంచి ఆదరణ లభిస్తుందని 400 పైగా పార్లమెంట్ స్థానాలు గెలుచుకుంటుందన్నారు.. బీబీ పాటిల్ గెలుపు కోసం కృషిచేసిన బిజెపి కార్యకర్తలు నాయకులు అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు ఎంపిటిసి దామోదర్ మాజీ సర్పంచులు.. సూర్య ప్రకాష్ అశోక్.. శ్రావణ్ కుమార్ మంగళ కృష్ణ ఎర్ర శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.


# గ్రేటర్‌లో బొల్లారం మున్సిపాలిటీ వీలీనం

- అభివృద్ధి దిశగా బొల్లారం మున్సిపాలిటీ
- ఐ న్‌టియు సి జిల్లా ఉపాధ్యక్షులు పుల్లగూర్ల లక్ష్మారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:గ్రేటర్ హైదరాబాద్ లో పటాన్ చెరు నియోజకవర్గం రింగ్ రోడ్డు లోపల మున్సిపాలిటీలు వెస్ట్ జోన్ లో వీలీనం త్వరలో కానున్నదని ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పుల్లగూర్ల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ వెస్ట్ జోన్ లో కలవనున్నదని దీంతో కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గం ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బొల్లారం అభివృద్ధి లో దూసుకుపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బియ్యం డెలివరీ వేగవంతం చేయాలి

## – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; బియ్యం డెలివరీ మరియు రబీ 2022-23 సీజన్ కి సంబంధించి టెండర్ అయిన ధాన్యం అప్పగింతలు త్వరగా చేయాలని రైస్ మిల్ యజమానులకు తేల్చి చెప్పారు. నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామం లో ఉన్న వేంకటేశ్వర రైస్ మిల్ ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా లో ఉన్న మిల్లర్లు బియ్యం డెలివరీ వేగవంతం చేసి త్వరగ వానాకాలం ధాన్యం బియ్యం అప్పగించాలని మరియు టెండర్ పూర్తి అయిన యాసంగి రభి 2022-23 ధాన్యం వెనువెంటనే అప్పగించేలా చర్యలు తీసుకోవాలని బియ్యం డెలివరీలో జిల్లాలను ముందు వరుసలో నిలపాలని, రోజు వారి బియ్యం పంపిణీపై సమీక్ష చేసి రోజు వారి నివేదికలు అందజేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట , జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు జిల్లా మేనేజర్ హరికృష్ణ ,సివిల్ సప్లై కార్పోరేషన్ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మహర్దశ

## –డి.అంజయ్య, మండల విద్యాధికారి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ఈరోజు శుక్రవారం నాడు సదాశివపేట మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సదాశివపేట, వెంకటాపూర్ ఉన్నత పాఠశాల, వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలను, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను, మనఊరు-మనబడి పనులు పరిశీలించారని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 2కోట్ల 15 లక్షల 41 వేలతో 12తరగతి గదులు, డైనింగ్ హాల్, బాలబాలికలకు మరుగుదొడ్లు సంవత్సరమైనది. విద్యుత్, పెయింటింగ్ లేకపోవడం వలన నిరుపయోగంగా ఉంది. ఈ విషయాన్ని మండల విద్యాధికారి డి.అంజయ్య జిల్లా విద్యాధికారులకు తెలిపి, జిల్లా కలెక్టర్ గారి రివ్యూ మీటింగ్ లో తెలపడం, కలెక్టర్ వెంటనే స్పందించి మిగిలిన పనులు పూర్తిచేసి పాఠశాలలు జూన్12 ప్రారంభమయ్యేలోపు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించడం జరిగింది. జిల్లా అడిషనల్ కలెక్టర్ పాఠశాలను పరిశీలించి రేపటి నుండి పనులు ప్రారంభించాలని జిల్లా అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ పాఠశాల పూర్తయితే ఆ పాఠశాలలో చదివే 400 మంది విద్యార్థులకు చక్కగా చదువుకునే అవకాశం ఉంది. మరో 200 మంది విద్యార్థులు అదరనంగా అడ్మిషన్ అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వెంకటేశ్వర్లు డి.ఇ.రాంకుమార్, మండల విద్యాధికారి డి.అంజయ్య, ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఎ.ఇ ప్రవీణ్ రెడ్డి, సిఆర్పి రాజేశ్వర్ పాల్గొన్నారు.

## అన్న హత్య కేసులో తమ్ముడికి జీవితకాల శిక్ష

# 20 వేలు జరిమానా



అల్లాదుర్గం, మేజర్‌న్యూస్: అన్న తమ్ముల మధ్య డబ్బుల విషయంలో తలెత్తిన గొడవలో సొంత అన్నను హతమార్చిన తమ్ముడికి మెదక్ జిల్లా న్యాయస్థానం జీవితకాల శిక్షతో పాటు రూ.20 వేలు జరిమాన విధిస్తూ జిల్లా జడ్జి పి లక్ష్మీ శారద శుక్రవారం తీర్పును వెలువరించారు. అల్లాదుర్గం సీఐ రేణుక, ఎస్సై ప్రవీణ్‌రెడ్డిలు తెలిపిన వివరాల మేరకు.. పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్వెర గ్రామానికి చెందిన నాయకుని విఠల్(28) సెంట్రింగ్ పని చేసేవాడు. గతేడాది మే నెలలో తన సొంత అన్న జగన్‌తో పైసల విషయంలో గొడవ జరిగింది. దీంతో బండరాయితో తలపై మొదడంతో జగన్ అక్కడిక్కక్కడే మృతి చెందారు. కేసు నమోదు చేసుకొని అప్పటి సీఐ జార్జ్ విచారణ చేపట్టి సాక్ష్యాలను కోర్టులో సమర్పించారు. నాటి నుండి విచారణ కొనసాగింది. హత్య చేసినట్లు రుజువు కావడంతో శుక్రవారం న్యాయస్థానం వెలువరించిన తీర్పులో విఠల్‌కు జీవితకాల శిక్షతో పాటు రూ.20వేల జరిమాన విదిస్తున్నట్లు తీర్పులో పేర్కొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ



రేగోడు సూర్యా- మేజర్ న్యూస్: వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠాన్ని శుక్రవారం రేగోడులో వైద్య ఆరోగ్యశాఖ-సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతించి శాలువాలు పూలమాలతో సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మున్నూరు కిషన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా, మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి, పిఎసిఎస్ డైరెక్టర్ నాగేందర్ రావు కులకర్ణి, మాజీ ఎంపీటీసీ అనిత రామా గౌడ్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు శంకరప్ప, సీనియర్ నాయకులు తుల్జారామ్ గౌడ్, సాయిలు, కుమ్మరి నారాయణ, రామా గౌడ్, డీలర్ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాధా కిషన్, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసాని కుంటను పరిశీలించిన అధికారులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఆసాని కుంట కబ్జా పై వివిధ పత్రికల్లో వార్తలు వచ్చిన నేపథ్యంలో శుక్రవారం రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు ఆసాని కుంట ను పరిశీలించారుఈ కార్యక్రమంలో తహశీల్దార్ యం.బిక్షపతి,ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ, సర్వేయర్ రామభద్రం, ఇరిగేషన్ అధికారులు మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, రెవెన్యూ ఆఫీసర్ శ్రీధర్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు పక్బందీగా నిర్వహించాలి

## : జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఈనెల 24 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయవలసినదిగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ అత్యంత జాగరూకతతో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, ఏ చిన్న పొరపాటు జరిగినా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని అన్నారు. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రం లోకి చేరుకోవాలని, ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సమీక్షిస్తూ, మే 24 నుండి జూన్ 3 వరకు జరుగుతాయని,ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరిక్షలకు జిల్లాలో 6,110 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, ఇందులో మొదటి సంవత్సరంలో 3,812 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 2,298 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని అన్నారు.. ఇందుకోసం 22 కేంద్రాలు ఏర్పాటు చేస్తూ ప్రతి కేంద్రంలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, 22 చీఫ్ సూపరింటెండెంట్లు. 22 శాఖాధికారులతో పాటు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, 4 సిట్టింగ్ స్క్వాడ్, 4 కస్టడీయన్ టీములు ఏర్పాటు చేశామని వీరు పరీక్షల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని అన్నారు.ప్రశ్న పత్రాల స్టోరేజికి 13 పాయింట్లు ఏర్పాటు చేశామని తెలిపారు.పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు పోలీస్ శాఖ ప్రశ్న ప్రత్రాల స్టోరేజి, తరలింపు లో, పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, వైద్య అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ లో అంతరాయనీ కలుగకుండా చూడాలని విద్యుత్ శాఖాధికారులను ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోనీ స్పీడ్ పోస్ట్ ద్వారా పంపాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో మంచినీరు, ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ గాడ్జెస్ వంటివి తీసుకురాకుండా తనిఖీ చేసి సమీపంలోని కలెక్టింగ్ పాయింట్ లో డిపాజిట్ చేయాలనీ, తమ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని ఇంటర్మీడియట్ అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీ డా: రాజేష్ ఆర్.టి.సి మేనేజర్ సుధా , విద్యుత్,పోస్టల్ , తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం మెదక్ ద్వారా జారీ చేయనైనది.

## శ్రీ మల్లన్న, బీరప్ప, కామరతి

# జాతర మహోత్సవం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : శ్రీ బీరప్ప స్వామిని ఆరాధించడం కన్నా మించింది ఈ కలియుగంలో లేదని కొలిచిన వారికి కొంగు బంగారమై వెలసిన సదాశివపేట శ్రీ కామరతి బీరప్ప కళ్యాణం సందర్భంగా స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర చైత్ర శుక్రవారం తేదీ 17 తారీకు నుండి 22 తేదీ బుధవారం వరకు ఈ బీరప్ప జాతర జరుగునని గొల్ల కురుమ యాదవ సంఘం వారు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింత గోపాల్ హాజరు కావడం జరిగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ మాట్లాడుతూ భక్తులందరూ మల్లన్న బీరప్ప కామరతి మహోత్సవం హాజరు అయ్యి స్వామివారి వివిధ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కామరతి బీరప్ప వారి అనుగ్రహమునకు పాత్రులు కాగలరని ఆయన తెలపడం జరిగింది.

సూర్య
www.suryaa.com
శనివారం
18 మే 2024

## అమ్మవారి విగ్రహాలు,కుంకుమర్చన ప్లేట్లు అందజేత



**మక్తల్, మేజర్ న్యూస్:** వాసవి మాత అమ్మవారి జయంతి సందర్భంగా మక్తల్ మండల పరిధిలోని కల్వాల గ్రామ ఆర్యవైశ్యులు అడిగిన వెంటనే నారాయణపేట జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి కల్వాల గ్రామం లో ఆర్యవైశ్యులకు వాసవి మాత విగ్రహాలు, కుంకుమార్చనకు ప్లేట్లు లలిత, విష్ణు సహస్ర నామాల పుస్తకాలను అందజేయడం జరిగింది, జిల్లాలో ఆర్యవైశ్యులకు ఎలాంటి సహాయం చేయాలన్న నా దృష్టికి తీసుకువస్తే నాకు తోచిన సహయం చేస్తానని మీరాబాయి తెలిపారు,కల్వల గ్రామం ఆర్యవైశ్య పెద్దలు మాట్లాడుతూ... మాకు అడిగిన వెంబడే సహాయం చేసిన కొత్త మీరాభాయికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మల్లికార్జున వైన్స్ యజమానిపై హత్య కేసు నమోదు చేయండి

### - కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకులు



**వనపర్తి ప్రతినిధి , మేజర్ న్యూస్ :** బండమీదిపల్లి చౌరస్తాలో ఉన్న మల్లికార్జున వైన్స్ యజమాని పై హత్య కేసు నమోదు చేసి శ్రీకాంత్ యాదవ్ కుటుంబానికి న్యాయం చేయాలని అఖిల భారత యాదవ మహా సభ మహబూబ్ నగర్ జిల్లా నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. గత నెల 25వ తేదీన బండమీదిపల్లి చౌరస్తాలో శ్రీకాంత్ యాదవ్‌తో పాటు అతని స్నేహితులు శివ, ఆంజనేయులు, రాఘవేంద్రలు వెళ్లగా వైన్స్‌కు చెందిన అరుణ్ కుమార్ రెడ్డి , కృష్ణారెడ్డి, వెంకటేష్ తో పాటు మరికొందరు అనుచరులు కలిసి శ్రీకాంత్‌పై అకారణంగాదాడిచేసి విచక్షణారహితంగా కొట్టడంతో ఊపిరితిత్తులు, కిడ్నీలు, శరీరంలోని ముఖ్య అవయవాలు దెబ్బతిన్నాయని, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 14వ తేదీన చనిపోయాడని శ్రీకాంత్ యాదవ్ కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీకాంత్‌పై దాడి చేసి అన్యాయంగా చావుకు కారణమైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని మద్యం షాపు లైసెన్స్‌ను రద్దు చేయాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో నాయకులు బూరమోని చందు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నరసింహ, తాటికొండ నరసింహ యాదవ్, పెద్దగొల్ల శ్రీనివాస్ యాదవ్, రామకృష్ణ యాదవ్, రాఘవేందర్, నారాయణ యాదవ్, పర్వతాలు యాదవ్, నాగరాజు యాదవ్, కాటం శ్రీధర్ యాదవ్, గంగపురి యాదవ్ ఉన్నారు.

## విద్యుత్ శివను పరామర్శించిన డిసిసి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ హాస్పిటల్ లో విద్యుత్ షాక్. కు .గురై చికిత్స పొందుతున్న చిన్న చింతకుంట మండల కేంద్రానికి చెందిన కరెంట్ శివ ను ఆస్పత్రిలో శుక్రవారం. దేవరకద్ర ఎమ్మెల్యే. జి మధుసూదన్ రెడ్డి పరామర్శించి, విద్యుత్ షాప్ గురైన బాధితుడు శివతో ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా సూపరి డెంట్ ను ఎమ్మెల్యే కోరారు ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి దేవరకద్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రంజిత్ కుమార్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు . ఎద్దుల. మధు సూధన్ రెడ్డి జి .అనిల్ రెడ్డి. మండల విలేకరుల సంఘం అధ్యక్షులు సి ప్రేమ్ కుమార్. కురుమూర్తి సురేష్ మాజీ సర్పంచ్ మొగిలన్న. శ్యాం సన్. మలాగర్ తదితరులు పాల్గొన్నారు

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌళిక వసతుల పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల పనులను పాఠశాలల పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, శుక్ర వారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు,తదితర అంశాలు పై జిల్లాల కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన కనీస మౌలిక వస్తువుల కల్పన పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్ లను ఆదేశించారు. వీడియో సమావేశం అనంతరం, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, అధికారుల తో మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులు నాణ్యతగా ఉండాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని 778 ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, పెయింటింగ్, బెంచీలు. గ్రీన్ చాక్ బోర్డు, మైనర్ మరమ్మత్తులు, పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టవలసిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. నాణ్యత ప్రమాణాల్లో ఎక్కడ రాజీ పడొద్దని సూచించారు. నాణ్యమైన మరుగుదొడ్లు, టాయిలెట్స్ లలో మంచి టైల్స్ , రన్నింగ్ వాటర్ ఉండాలని ఆదేశించారు. పాఠశాలల్లో మున్సిపల్ నల్లా లేనిచోట హెచ్ఎండబ్ల్యూఎస్ వారితో మాట్లాడి పైప్ లైన్ ద్వారా పిల్లలకు మంచి త్రాగునీరు అందేలా చూడాలన్నారు. పాఠశాలల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. పాఠశాలల్లో తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్ తదితర వాటిని రిపేర్ చేయించు కోవాలని అన్నారు. పాఠశాలల్లో ఉన్న టాయిలెట్స్‌కు, లేనిచోట కొత్తవి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. పాఠశాలల్లో త్రాగునీటి సమస్య రాకుండా పాత వాటికి రిపేర్ చేయించాలని స్టీల్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని, పనులన్నీ నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. పాఠశాలల్లో పనులు చేపట్టకముందు, పనులు చేపట్టిన తర్వాత వాడి ఫోటోలను తీయాలని ఆయన తెలిపారు. గ్రామ స్థాయి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల తోడ్పాటుతో పనులు పూర్తి చేయాలని, పాఠశాలల్లో అన్ని వసతులతో రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు స్వాగతం పలుకాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులకు డ్రెస్సుల కుట్టు పనులు స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని, ఏ సంఘంలోనైనా కెపాసిటీకి తగిన పనులు చేయలేకపోతే ఇతర సంఘాలకు అప్పగించాలని, సకాలంలో డ్రెస్సులు కుట్టేలా క్షేత్రస్థాయిలో ఎపిఎంలు పర్యవేక్షించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్‌లలో చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటి ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో జూన్ 07 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, అన్నారు. రైతులకు ఎట్టి పరిస్థితులలో నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ప్రారంభించామని, చివరి దశలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు పురోగతి అంశాలను ఎప్పటికప్పుడు ప్రచారం చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించాలి - డీఆర్వో రవికుమార్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఈనెల 24 నుంచి జూన్ 1 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను అన్ని డిపార్ట్ మెంట్ల అధికారులు సమన్వయంతో, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) రవి కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్ పరీక్షల వివరాలు తెలియజేసారు. జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం 6585 మంది, రెండవ సంవత్సరం 3719 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 10,304 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. ప్రథమ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు ద్వితీయ సం. పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుండి 5:30 గంటల నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు అర గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. గ్రామాల నుంచి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేసుకోవడానికి వీలుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఉదయం 7:00 గం.లకు అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జెరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టిక్కెట్ లలో ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులకు సహకరించేందుకు తగు మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగు నీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య అధికారులు సిబ్బందిని నియమించి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్. ప్యాకెట్లు, హెల్త్‌కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్, పోలీసు శాఖ, విద్యుత్, ఆర్టీసీ, వైద్యం, మున్సిపల్ శాఖ తదితర అధికారులు కార్యాలయ సిబ్బంది సందీప్, సాధిక్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలను ప్రజలను తిరస్కరించారు

### - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు . జి. మధుసూదన్ రెడ్డి జిఎంఆర్



**మహబూబ్‌నగర్ టౌన్. మేజర్‌న్యూస్:** బిఆర్ ఎస్. బిజెపి కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు తిరస్కరించారని డిసిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి . మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే . జి. మధుసూదన్ రెడ్డి నిర్వహించారు ఈ సందర్భంగా జియంఆర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పనిచేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు తిరస్కరించారని, బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు డబ్బుకు అమ్ముడుపోయి రాత్రికి రాత్రే ఉన్నఫలంగా కారు గుర్తును కాదని బూత్ ల వద్ద కమలం గుర్తు తరఫున ప్రచారం చేశారని, బిఆర్ఎస్, బిజెపి రాజకీయాలను ప్రజల అసహ్యించుకున్నారని, ఈ అపవిత్ర కలయికను ప్రజలు తిరస్కరించి... కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వేశారని, లక్ష మెజార్టీతో శ్రీ చల్లా వంశీచంద్ రెడ్డి గెలవబోతున్నారని, జూన్ 4వ తేదీన సంబరాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెన్హర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజమత్ అలీ ఐ ఎన్ టి.యు సి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్ కౌకుంట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి మూసాపేట్ మండల అధ్యక్షులు శెట్టి శేఖర్ , సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ మరియు లయన్స్ హార్ట్ అండ్ ఐ ఫౌండేషన్ అద్వర్యం లో ఆర్థికసహాయం




**వైరా.సూర్యరూరల్ న్యూస్:-** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అద్వర్యంలో ఇటీవల అనారోగ్యం కు గురైన వైరా బోడేపూడి కాలనీ కీ చెందిన రాజు నిమ్స్ హాస్పిటల్ లో వైద్యం కోసం అడ్మిట్ అయిన సందర్భం గా వైద్య ఖర్చుల నిమిత్తం వైరా గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులు మరియు లయన్స్ హార్ట్ అండ్ ఐ ఫౌండేషన్ అద్వర్యం లో 40,000/-రూపాయలను ఆర్థికసహాయం అందించారు. ఈ కార్యక్రమము లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ గారు మాట్లాడుతూ గతము లో కూడా లయన్స్ హార్ట్ అండ్ ఐ ఫౌండేషన్ ద్వారా మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ తీగల మోహనరావు గారి సహకారం తో గుండె జబ్బు తో హైదరాబాద్ లో వైద్యము పొందిన వారికి సహాయం చేయటం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమము లో %+మీ% కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, లగడపాటి ప్రభాకరరావు తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ వుయ్యూరు రామకృష్ణ జాలా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు గుడ్‌మార్నింగ్ గ్రూపు సాయం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే17)మండల విశ్వనాధపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మృతుల కుటుంబాలకు కారేపల్లి క్రాస్‌రోడ్ కు చెందిన గుడ్‌మార్నింగ్ సోషల్ మీడియా గ్రూపు సభ్యులు శుక్రవారం సాయం అందించారు. విశ్వనాధపల్లికి చెందిన పంచాయతీ వర్కర్ విసనపల్లి వెంకటేష్‌సౌజన్య ల కుమార్తె అన్యన్య(7నెలలు) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆకుటుంబానికి గ్రూపు సభ్యులు ఆర్థిక సాయం అందించారు.కారేపల్లి క్రాస్‌రోడ్‌కు చెందిన చింత లక్ష్మి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఆమె కుటుంబాన్ని పరామర్శించిన గ్రూపు సభ్యులు క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో



గ్రూపు సభ్యులు పుచ్చకాయల శ్రీనివాసరావు, వద్దె వెంకటయ్య,చిప్పలపల్లి వెంకన్న, గుజ్జర్లపూడి రాకేష్,హైమద్ పాషా, బాలాజీ,పాముల సురేష్,హట్కర్ నెహ్రూ, భద్రం,నరేష్,బట్టు మోహన్,గంగాధరణి ఉపేంద్రచారి,నిమ్మల వెంకటేష్,మల్లెకంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాకు సీఎం అభినందనలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే17)కాంగ్రెస్ పార్టీ వైరా నియోజవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ కనకం పవన్ కళ్యాణ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు .హైదరాబాద్‌లో జరిగిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమావేశంలో ఖమ్మం జిల్లా సోషల్ మీడియా తో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా చర్చించారు. పార్లమెంట్ ఎన్నికలలో సోషల్ మీడియా చేసిన పాత్రకు మెచ్చిన ఆయన వైరా నియోజవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ కనకం పవన్ కళ్యాణ్ ను భుజం తట్టి అభినందించారు. ఎన్నికలలో సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేసి సీఎం మెప్పు పొందిన పవన్‌కళ్యాణ్ టీమ్‌ను మండల కాంగ్రెస్ నాయకత్వం అభినందించింది.



# లారీలకు లోడింగ్ ఇవ్వండి

**- నాల్గవ రోజు నిరసనలో వంటా వార్పు**

**- సింగరేణి యాజమాన్యం స్పందించే వరకు నిరసన ఆగదు**

**- లారీ యజమానులు**





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి నమ్ముకొని లారీలు నడుపుతున్న తమకు లోడింగ్ ఇచ్చి ఆదుకోవాలని, పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్న సింగరేణి ఇప్పటికైనా తమ పందాను మార్చుకొని, రైలు మార్గం ద్వారా జరుపుతున్న బొగ్గు రవాణాను నిలిపివేసి, రోడ్డు మార్గం ద్వారా బొగ్గును తరలించాలని, తమకు ఇచ్చిన హామీ ప్రకారం 40% లోడింగ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిరసనలో భాగంగా వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు లారీ యజమానులు.2006లో సింగరేణి యాజమాన్యం అప్పటి భూ నిర్వాసితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా విస్మరించి, లారీ యజమానుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ గత నాలుగు రోజులుగా లారీ యజమానుల యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమం నాలుగో రోజు తీవ్ర రూపం దాల్చింది. నాలుగో రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా కుటుంబాలతో కలిసి వంట మార్పు కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రమేష్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం లారీలకు 40% బొగ్గు లోడింగ్ ఇవ్వాల్సి ఉన్న, ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగానే ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. ఆర్ సి హెచ్ పి ద్వారా తమకు ఇవ్వాల్సిన 40 శాతం బొగ్గును తరలించి, రైలు మార్గం ద్వారా తరలించి తమ పొట్టలు కొడుతుందని, రోడ్డు మార్గం ద్వారా బొగ్గు రవాణా నిలిచిపోవడంతో కిస్తీలు కట్టలేక ఫైనాన్స్ వారి కి లారీలు అప్పగించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి భూ నిర్వాసితులమైన తాము లారీలను కొనుగోలు చేసి, లోడింగ్ ద్వారా వచ్చిన అర,కొర పైసలతో కుటుంబాలను పోషించుకుంటుంటే మాపై పిడుగు వేసినట్లు ఆ 40% బొగ్గు బొగ్గులు కూడా లోడింగ్ కు ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. గత నాలుగు రోజులుగా సామరస్యంగా సమస్యను పరిష్కరించుకుందామని చూసిన, సింగరేణి యాజమాన్యం చీమకుట్టినట్లు కూడా లేనట్లు వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మార్పు కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. సింగరేణి యాజమాన్యం స్పందించకుంటే నిరసన కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీ.ఎల్ ప్రసాద్, కోటిరెడ్డి,షేక్ కీజర్, నజీర్ బాబు, షేక్ లియాఖత్,ఐ.శ్రీనివాసరావు,మునీర్,కోట మోహన్ రావు, సూరిబాబు,వేముల విశ్వనాధం,మౌలాళి,దాసు,మిరియం మధు,మస్తాన్,అన్వర్, రెహమాన్ , చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ నిలిపివేత



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మే (17) :మండల పరిధి పెద్ద కోరుకొండి సబ్ స్టేషన్ పరిధిలో గల 33/11 కే వి లో మరమ్మతుల కారణంగా పెద్ద కోరుకొండి చెన్నూరు లింగాల రావికంపాడు ఎర్ర బోయినపల్లి వెన్నవల్లి తెల్లగవరం మర్లపాడు చిన్న కోరుకొండి తాళ్లూరు వెంకటాపురం గ్రామాలలో ఉదయం 08:00 గంటల నుండి 11:00 వరకు మరమ్మత్తుల కారణంగా విద్యుత్తును నిలిపివేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈ గ్రామాల ప్రజలు విద్యుత్తు అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విద్యుత్తు అసిస్టెంట్ ఇంజనీరు తిరుపతిరావు ఓ ప్రకటనలో తెలిపారు.

# కుమారుడు చదువుల కోసం నిరంతర శ్రమించిన శ్రమజీవులు

**-విద్యాభ్యాసం లేని తల్లిదండ్రులు**

**-డాక్టరేట్ పొందిన కుమారుడు వెంకటరత్నం**

**-అత్యానంద భరితులైన తల్లిదండ్రులు**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండలం లోని చెన్నారం గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్స్ బట్టపోతుల వెంకటరత్నం డాక్టరేట్ ను పొందారు.అగ్రికల్చర్ డేటా నుంచి తెగుళ్లను వర్గీకరించటానికి డిప్ లెర్నింగ్ టెక్నిక్స్ అనే అంశంపై అందించారు.ఈ మేరకు ఉస్మానియా యూనివర్శిటీ డాక్టరేట్ ను అందించారు.కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ (ఇన్ఫర్మేటిక్స్) విభాగంలో పరిశోధనలు నిర్వహించారు.గైడ్ గా హైద్రాబాద్ కు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్, సీబీఐటీ(ఐటీ) డాక్టర్.డి.లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించారు. మారుమూల గ్రామంలో నిరుపేద కుటుంబం లో ప్రాన్సిస్ - రామలక్ష్మి దంపతులు వ్యవసాయ కూలీలు.వీరికి చదువు కూడ రాదు.కానీ కుమారుడు ఉన్నత చదువుల కోసం నిరంతర శ్రమించిన శ్రమజీవులు.ఈ సందర్భంగా కుమారుడు ను పలువురు అభినందించారు. అత్యానంద పరితులైన తల్లిదండ్రులు చదువు మాకు రానప్పటికీ తన కుమారుడు డాక్టరేట్ పొందాడని అనేకమందికి చెప్పుకుంటూ ఆనందం పొందారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు అవకాశం కల్పించండి

**విద్యావంతులకు మండల కాంగ్రెస్ నాయకులు చాట్ల పరశురామ్ పిలుపు**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్**.....ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి, ఖమ్మం నల్గొండ వరంగల్,కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త సైనికుల పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓటు వేసి గెలిపించి మన సమస్యలు గురించి మాట్లాడతారని ఆయన అన్నారు.

# గొడుగు వితరణ




వైరా.సూర్యరూరల్ న్యూస్: లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద రోడ్డు ప్రక్కన విగ్రహం నీడన చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్న కిన్నెర కృష్ణ మరియు ప్రక్కన జామకాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న కిన్నెర ఆదెమ్మకు ఎండ నుంచి రక్షించుకునే విధంగా లయన్స్ క్లబ్ వారు ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగును పీ.ఎం.జే.ఎఫ్ విడిజి- 2 ఎలెక్ట్ కె.వి ప్రసాద్ గారి సహకారంతో లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో క్లబ్బు సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు బాధ్యులు వనమా వెంకటేష్ తదితరులు పాల్గొనినారు.

## అంత్యక్రియలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల్ శేల్గిరా గ్రామ తండా మాజీ సర్పంచ్ దేవులి బాయి అనారోగ్యంతో శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యాన్ని చెప్పి పార్థివ దేహానికి పూలమాలవేసి అంత్యక్రియలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారి వెంట బాబురావు గోవిందరావు చందర్ పటేల్ శ్రీ రాజు లక్ష్మణ్ గ్రామ ప్రజలు తండా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దండుపల్లి చౌరస్తా వద్ద

# బీఆర్ఎస్ ధర్నా

- రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ వెంటనే చెల్లించాలి
- మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి డిమాండ్

తూప్రాన్; మేజర్ న్యూస్ : వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ చెల్లించాలని కొనుగోలు కేంద్రాల ద్వారా వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉమ్మడి మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి వద్ద జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ ధర్నాకు ఎఫ్ డి సి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి నాయకత్వం వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోల్లు బోనస్ చెల్లింపుల విషయంలో రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ప్రతాప్ రెడ్డి ఆరోపించారు. ఆందోళన కార్యక్రమాలను ఫోటోలు, వీడియోలు తీస్తున్న పోలీసులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పోలీసులు రైతుల పక్షాన ఉండాలని కోరారు ఈ సందర్భంగా పోలీసుల పేరుతో ఆందోళనకరులు పాటలు పాడారు. ఈ ఆందోళన కార్యక్రమంలో తూప్రాన్ మనోహరాబాద్ మండలాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంజీర నదిలో మృతదేహం లభ్యం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సిరూర్ గ్రామ శివారులోని మంజీర నది బ్యాక్ వాటర్ లో వ్యక్తి మృతదేహం శుక్రవారం నాడు లభ్యం స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న రాయికోడ్ ఎస్సై వెంకట్ రెడ్డి మృతుడు జహీరాబాద్ మండలం పస్తపూర్ గ్రామానికి చెందిన తలారి రవికుమార్ 50 సంవత్సరాలు గా గుర్తించిన పోలీసులు ఫైల్స్ వ్యాధితో బాధపడుతూ ఎంత కూడా తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య కు పాల్పడ్డట్లు తెలిపిన మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రాయికోడ్ ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలింపు జరిగింది అని తెలిపారు

# ప్రభుత్వ స్థలంలో ఓ వైపు గోశాల, మరోవైపు ప్రవేట్ పరిశ్రమలకు లీజులు

- బొల్లారం మున్సిపల్ ఆదాయానికి భారీ గండి
- ఆసాని కుంట కబ్జా పై చర్యలు తీసుకోవడం లో అలసత్వం ఎందుకు?
- ఎవరి ప్రమేయం తో ఆసాని కుంట ను కాపాడుతున్నారు?
- ముడుపులు ముట్టడం తో పట్టించుకోని అధికారులు
- ఐఎన్‌టియు సి జిల్లా ఉపాధ్యక్షులు పుల్లగూర్ల లక్ష్మారెడ్డి





జిన్నారం మేజర్ న్యూస్:ఆసాని కుంట కబ్జా పై చర్యలు తీసుకోవడం లో అలసత్వం ఎందుకు అని ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పుల్లగూర్ల లక్ష్మారెడ్డి ప్రశ్నించారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ రెండు సార్లు ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కబ్జా గురైన ఆసాని కుంట కబ్జా పై సందర్శించి చూసి వెళ్లుతున్నారే తప్ప ఎవరి ప్రమేయం తో కబ్జా ను కాపాడుతున్నారని ఆయన మండిపడ్డారు.ఇందులో కొంత మంది నాయకుల అండదండలతో ముడుపులు తీసుకుని నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆసాని కుంట కబ్జా నుండి పరిరక్షించాలని,ఆసాని కుంట కబ్జా చేసి ధర్మన్ అగర్వాల్ ఓ రీసైక్లింగ్ పరిశ్రమ కి గత పన్నెండు సంవత్సరాలుగా లీజు కు ఇచ్చారని మున్సిపల్ అధికారులు నోటీసులు ఇవ్వడంతో గోవులను తీసుకొచ్చి ప్రభుత్వ స్థలాన్ని కాపాడుకోవడానికి కబ్జా లొ ఉన్నాడు ఓవైపు గోశాల, మరోవైపు ప్రవేట్ పరిశ్రమలకు లీజులు ఈ పరిశ్రమ కు ఎలాంటి పన్నులు ఎందుకు వసూలు చేయలేదని ఒక సామాన్యుడు అరవై గజాలు ఇంటి కి పన్ను కట్టకపోతే మున్సిపల్ అధికారులు ఆస్తి ని జప్తు చేస్తారని అలాంటిది ఏకంగా సెంట్రింగ్, రీసైకిలింగ్ పరిశ్రమ కు లీజు కు ఇచ్చారని దీనిపై పన్నులు ఎందుకు వసూలు చేయలేదని ఇందులో ఎంత మంది కి వాటాలు ముట్టినవి అని ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఆసాని కుంట కబ్జా నుండి కాపాడాలని ఆయన కోరారు.

# యువతే దేశానికి సంపద

## కేఎస్పీపీ పట్టాల ప్రదానోత్సవంలో జస్టిస్ ఏ.కే.మిశ్రా

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ;యువతే దేశానికి సంపద అని, వారు దేశ సమగ్రత, సానుభూతి, నైతిక నాయకత్వ సూత్రాలకు కట్టుబడి ఉండాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్పర్సన్ జస్టిస్ అరుణ్ కుమార్ మిశ్రా అన్నారు. కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ తన రెండో పట్టాల ప్రదానోత్సవ (గ్రాడ్యుయేషన్ డే) వేడుకను శుక్రవారం గీతం హైదరాబాద్ ప్రాంగణంలోని కిన్నెరా సెమినార్ హాలులో ఘనంగా జరుపుకుంది. సంప్రదాయ అకడమిక్ ప్రొసెషన్తో ప్రారంభమైన ఈ వేడుక జాతీయ గీతాలాపన, జ్యోతి ప్రజ్వలనతో శ్రీకారం చుట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ అరుణ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ, పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను అందుకుంటున్న విద్యార్థులను అభినందించారు. పబ్లిక్ పాలసీ యొక్క భవిష్యత్తును రూపొందించడంలో వారి పాత్ర, ప్రాముఖ్యతలను నొక్కి చెప్పారు. పబ్లిక్ పాలసీ ద్వారా న్యాయం, ధర్మం, ఉమ్మడి ప్రయోజనాలు కొనసాగించాలని, యువత తీసుకునే నిర్ణయాలు, వారు సమర్థించే విధానాలు, చర్యలు అసంఖ్యాక వ్యక్తుల జీవితాలపై తీవ్ర ప్రభావాలను కలిగి ఉంటాయని గుర్తుంచుకోవాలన్నారు.అందరికీ హక్కులను కల్పించడంలో భారత రాజ్యాంగం యొక్క పాత్ర, వివిధ కార్యక్రమాల ద్వారా విభిన్న వ్యక్తులను భాగస్వాములను చేయడంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ చేస్తున్న ప్రయత్నాలను ఈ సందర్భంగా జస్టిస్ మిశ్రాఉటంకించారు. అర్థవంతమైన, ఉద్దేశపూర్వక జీవితాన్ని గడపడం ద్వారా తాము పనిచేస్తున్న సంస్థ, తమ కుటుంబంతో పాటు మాతృదేశానికి కీర్తి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.గీతం







అధ్యక్షుడు ఎం. శ్రీభరత్ తన అధ్యక్షోపన్యాసంలో పట్టభద్రులను అభినందించి, ముఖ్య అతిథిని సత్కరించారు. కౌటిల్యా డీన్ ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ ముఖ్య అతిథిని పరిచయం చేశారు.గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు కేఎస్పీపీ విద్యార్థి అర్చనా గుప్తాకు ప్రతిజ్ఞను అందజేయగా, ఆమె విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిథి నుంచి పట్టాను అందుకున్న వారి పేర్లను కేఎస్పీపీ డీన్ ప్రకటించారు. కాగా, గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ అధికారిక ధ్రువీకరణలపై ఉప కులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం సంతకం తీసుకున్నారు. ఈ పట్టాల ప్రదానోత్సవంలో 25 మంది కేఎస్పీపీ విద్యార్థులు స్నాతకోత్తర (పీజీ) డిగ్రీలను, అత్యుత్తమ ప్రతిభ కనబరచిన వారు బంగారు పతకాలను అందుకున్నారు. యనమండ్ర మల్లికార్జునరావు బంగారు పతకాన్ని ప్రణీత పుల్లమ రాజు, ప్రియా భట్కర్లు సంయుక్తంగా అందుకున్నారు. అంతర మైత్రా డీన్ అవార్డును అందుకుంది. పబ్లిక్ పాలసీ మాస్టర్స్ ప్రోగ్రామ్లో మొదటి ర్యాంకర్గా ప్రణీత పుల్లంరాజు గీతం ప్రెసిడెంట్ పేరిట నెలకొల్పిన బంగారు పతకాన్ని అందుకున్నారు. తమ పిల్లలను వృత్తినిపుణులుగా తీర్చిదిద్దినందుకు తల్లిదండ్రులు కౌటిల్యా అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కేఎస్పీపీ విద్యార్థి వినాయక శ్రీచైతన్య విద్యార్థులందరి తరఫున తన స్పందనను తెలిపారు. చివరగా, కౌటిల్యా సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వల్ వందన సమర్పణతో ఈ పట్టాల ప్రదానోత్సవం ముగిసింది.